REGD. NO. M. 3152

24—10—52 శుక్రవారం

# పారుదలసౌకర్యాలులేక, పంటలు పండక, అధికశిస్తులతో చితికిపోయిన

# జమీన్ రైతాంగం సర్‌చార్జిని భరించలేదు

ESTD: 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 24 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 43 |
|---|---|---|

## అభివృద్ధిలోవున్న ప్రాంతాలను, కాని వాటిని ఒకటిగా పరిగణించగూడదు

జరుగుతున్నవి. ఎప్పటికప్పుడు మారుతూ వుం గుతున్న వ్యవసాయ ఖర్చులనుబట్టి, కుటుంబం అంతపై కేంద్రీకరిస్తున్న శక్తిమనుబట్టి శిస్తు నిర్ణయం జరగడంలేదు. అందువల్లనే కొద్దిగా వున్న భూములమీద శిస్తుతగ్గించాలనే ఒత్తిడి చాల కాలంగావుంది. ఆ పరిస్థితుల్లో సర్‌చార్జి విధించడం అన్యాయంగా వుంటుంది.

రెండువందలు శేలమంది పట్టాదార్ల పట్టాదార్లందరిమీద పన్నువిధించడం అన్యాయం. అందువల్ల దీనికిమార్గం వ్యవసాయ ఆదాయంపైపన్ను.

కమిటీ రెండవ సమావేశంలో, 6కి ఎకరాలకు తక్కువవున్న రైతు ఆదాయం, జీవిత పరిమాణం విషయంలో ప్రభుత్వం ఒక నివేదిక యిచ్చింది. తూర్పు గోదావరిలో 6కి ఎకరాలు వున్నవారి ఆదాయం రు 621 లు; ఖర్చు 1,243 రూపాయలు, తక్కిన జిల్లాల విషయంకూడా అంతే. వ్యవసాయ ఖర్చుల వివరాలు ప్రభుత్వ మిచ్చిన పత్రికలలో లేవు.

ప్రభుత్వం సర్‌చార్జి విధించాలని పట్టుబట్టితే, మెట్టప్రాంతాలపైనా మినహాయించాలని సూచించిన లచ్చన్న, భక్తవత్సలంగారూ దుగార్ల అభిప్రాయానికి సానుభూతి చూపవలసివుంది. కాని ప్రభుత్వం అదికూడా తోసివేసింది.

మినహాయింపు పరిమితి 500 లకు గాని, 250, 150 గాని వుంచాలని ప్రయత్నించాము. చివరకెందుకు రాఘవేంద్రరావు కమిటీ, వ్యవసాయ సంస్కరణల సంఘం సూచించినవే. కాని అదీపోయింది. ఈ బిల్లును అందరూ, పత్రికలు నైతం వ్యతిరేకించినవి. కావున ఈ సవరించిన బిల్లునుకూడా అన్యాయమైందని భావిస్తూ పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

### లచ్చన్న వ్యతిరేకత

కమిటీలో ఒక సభ్యులైన కృషీకార్ పార్టీ నాయకుడు శ్రీగౌతు లచ్చన్న, ఈ బిల్లును మొదటినుండి తామువ్యతిరేకిస్తున్నామని, సెలక్టుకమిటీలో సాధక బాధకాలు చర్చించేదానికి అవకాశమే లేక పోయిందని, ఏవిషయాన్ని చర్చింపకుండా కమకున్న కొద్దిమెజారిటీని ఆధారంగా చేసుకొని, ప్రతిసలహాను పెడచెవిని పెట్టారని, మాజీ ప్రధాని, రైతు అయిన రామస్వామి రెడ్డియార్ గారి మెమొరాండం అనుగ్రహపూర్తిగా తీసుకొరాబడ లేదని, ఈ పరిస్థితుల్లో తామున్నదానివల్ల రైతులకు ఎలాటి మేలు చేయలేమనే ఉద్దేశ్యంతో కమిటీనుండి 10-9-52 తేదీ నిష్క్రమించామని లచ్చన్నగారు తెలియజేశారు.

సెలక్టు కమిటీలో బిల్లుకు అనుకూలంగా 11 మంది, వ్యతిరేకంగా 9 మంది ఓటు చేశారు.

భూమిశిస్తు సర్‌ఛార్జిబిల్లు సెలక్టుకమిటీలో కొద్దిగా మార్పులుగా సించబడి, ప్రచురించ బడింది. శాసనవిషయంలో కమిటీగావించిన ముఖ్యమైనమార్పులు, ఇదివరలో 50 మించిన శిస్తుమీదవున్న 4 అణాల సర్‌ఛార్జి 2 అణాలకు తగ్గించబడింది. ఇదిగాక మొదటిబిల్లు ప్రకారము 50 నుండి 400 వరకు నాల్గణాలుండేవని, ఇప్పుడు 100 రూ. ల తర్వాత నాల్గణాలు, 300 తర్వాత ఎనిమిదణాలుగా మార్చబడింది. బిల్లువిషయంలో పాత, కొత్తల తేడా:—

| మొత్తం | పాతరేటు | కొత్తరేటు |
|---|---|---|
| 50 లోపల | ... | ... |
| 50 పైన | 0—4—0 | 0—2—0 |
| 100 ,, | ... | 0—4—0 |
| 300 ,, | ... | 0—8—0 |
| 400 ,, | 0—8—0 | 0—8—0 |
| 500 వరకు | 0—12—0 | 0—12—0 |
| 500 పైన | 1—0—0 | 1—0—0 |

అంటేయిప్పుడు 500లకు పైగా శిస్తుచెల్లించేవారు ఇకముందు రెట్టింపురూపాయలు చెల్లించవలసి వుంటుందన్నమాట.

సవరించబడిన బిల్లులోని మరికొన్ని ముఖ్యాంశాలు.

(1) భూమిశిస్తులో సీలింగ్ 8 రూపాయలకంటే మించగూడదు.

(2) విభాగమైనప్పుడుగాని, అన్యాక్రాంతమయినప్పుడుగాని, ఆ భవిష్యత్ తగ్గింపు కోరవచ్చును. ఇదివరలో అది మూడు సంవత్సరాలవరకు కోరగూడదనే నిబంధన వుండినది.

(3) మత, ధర్మసంస్థలకు సంబంధించివున్న భూములను ఒకటిగాగాక, వేరువేరుగా రిజిస్టరు చేయించుకొనే అవకాశం ఏర్పరచబడింది.

(4) ఇప్పుడు లెక్కించ్చినవారికి 1000

## ఆచార్య రంగా జన్మదినం



నవంబరు7వ తేదీ భారత రైతుకూలీ ప్రజలకు పర్వదినం. ఆనాడే అఖిలభారత రైతుఉద్యమ నిర్మాత, సారథి, నాయకుడు అయిన ఆచార్య రంగాగారి జన్మదినం. వచ్చే నవంబర్ 7న రంగాగారి జీవితరంగంలో 53 వ సంవత్సరం అడుగిడుతుంది.

ఆయన జీవితమే మహోద్యమాల - ప్రజా ఉద్యమాల పుట్ట. యువజన విద్యార్థులను మేల్కొలిపి, రాజకీయ పాఠశాలలద్వారా వారికిశిక్షణ యిచ్చారు. జమీందారీ రైతు ఉద్యమాన్ని స్థాపించి, జమీందారీ విధానం రద్దుపరిపించారు. ఇనాందారీ రైతుసంఘాన్ని స్థాపించి, ఇనాం రైతుహక్కుల రక్షణకు కృషిచేస్తున్నారు. చేనేత వుద్యమ నిర్మాతయై, వారి హక్కులకోసం పోరాడారు. హరిజనుల ఆర్థిక సాంఘిక హక్కులకోసం ఆందోళనసాగించారు. అందరికంటే ముందు కూలీలను సంఘటితపరచటానికి ప్రయత్నించిన గౌరవంకూడ వారిదే. రైతు సంఘాలు స్థాపించి, ఆ సేతు హిమాచలపర్యంతం రైతాంగ వుద్యమానికొక స్వరూపమిచ్చి, దేశవ్యాపిత రైతాంగ విప్లవాన్ని లేకెత్తించారు. ప్రపంచంలో సంపదంతా యే ఒక్క వర్గానికో గాక సర్వశ్రామిక ప్రజలకు సమానంగా అనుభోగ్యం కావాలని వారి ఆశయం.

అలాంటి నిష్కల్మష, నిస్వార్థ, నిరుపమాన సేవాతత్పరుడైన నాయకుని జన్మదినోత్సవం ఏ ప్రజలకు వుత్సాహంకల్గించదు?

కనుక నవంబరు 7 వ తేదినుండి 15 వ తేదివరకు ప్రజలంతా యీ మహనీయుని 53 వ జన్మదినోత్సవాన్ని దేశమంతటా - ఊరూర, వాడవాడ లత్యంతవైభవంగా జరిపి, మన నాయకునిపట్ల మనకుగల ప్రేమ, గౌరవాలను భక్తిప్రపత్తులను ప్రదర్శించుతూ వారి మహదాశయాలను విరివిగా ప్రచారంచేయటానికి పూనుకోవాలి.

ఈ సమయంలో ప్రతి ఒక్కరూ, ప్రతిగ్రామం ఉచితరీతిని, వారి జన్మదినోత్సవ నిధికి విరాళాలు పంపగోరాము.

ఇంటిలోపూవు-ఈశ్వరునికోమాల అన్నట్లు ప్రతి ఒక్కరూ ఎంతో కొంత విరాళమిస్తే చాలు అవుతాయి. ప్రతిఒక్కరూ తమ శక్తి కొలది విరాళాలుపంపి, ఉత్సవాలు జరిపి, తోడ్పడగోర్తాము.

యన్. వి. నాయుడు
గౌతు లచ్చన్న
జన్మదినోత్సవ కమిటీ కార్యదర్శులు.

# వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించడమే ఉత్తమ మార్గం!

రూపాయలవరకు జరిమానా విధించబడవచ్చు - ఇవి అందులోని ముఖ్యాంశాలు.

### బిల్లుకు వ్యతిరేకత

ఈబిల్లును వ్యతిరేకిస్తూ సెలక్టుకమిటీ సభ్యులైన శ్రీ గౌతు లచ్చన్న, విశ్వనాథం, డా. అరంగనాథన్, యం. నారాయణమూర్తి, యన్. వ్యాసుమ్ ప్రకాశం, సి. రామలింగయ్య, యన్. యన్. గోల్కొండ ఛెటిల్, సి. హెచ్. కవరక్, యన్. సి. కొండయ్య, యన్. సి. సి. ఆంధ్రోని చెట్టిగారలు ప్రత్యేకంగా ఒక నివేదిక సమర్పించారు. బిల్లును వ్యతిరేకించుటకు వారు తెల్పిన కారణాలు- వ్యవసాయం నష్టంమీద జరుగుతున్నది. తిండి, గుడ్డ, ఇల్లు అభావంతో ప్రజలు విసిగి వేసారిపోయివున్నారు. రైతు ఆర్థికస్థితి కొత్తగా బాగులేదు. ఇప్పుడుమాపు తున్న బడ్జెట్ లోటు సరైందికాదు. అన్యాయం పన్నువల్లనే ఆలోటు పూడుతుంది. పన్ను విధింపు భరించలేని ఒక సంఘం నియామకం కావలెను.

భూమి శిస్తువిషయంలో ఒక అన్యాయం జాగుండవచ్చు. అంతమాత్రంచేత మాకులక్షల

కొరవ 4 వ పేజీలో

చంద్రభవన్ (పాత మాడరన్ కేఫ్)

పొగతోట సమీపం — నెల్లూరు.

కొత్త మేనేజిమెంటులో సరికొత్త యేర్పాట్లు.

భోజనం-టిఫిన్ విద్యార్థులకు ప్రత్యేకరేటు.

ఒక్కసారి విచ్చేసిన మార్పు మీకే తెలుస్తుంది—

—యం. రామనాథ్ — మేనేజరు.

# మైకా ప్రపంచంలో అవినీతి, పోటీలు తొలగించి రక్షణ కలిగించాల!

★★★ శ్రీ ఏనుగ నరహరిరెడ్డి ★★★

ఈనాటి భారత మైకా మార్కెట్‌లోని అవకతవకలను సరిదిద్దుటకు తీసుకోదగిన చర్యలను సూచించుటకుముందు యీనాడు మన మైకా ఎగుమతి వ్యాపారంలోగల లోటుపాట్లను స్థూలంగా పరిశీలించటం అవసరం.

రెండవ ప్రపంచ యుద్ధానికిపూర్వం యీ మైకా ఎగుమతి వ్యాపారంలో రెండువందల మంది వ్యక్తులు, వ్యాపారసంస్థలు మాత్రమే నిమగ్నమై వుండేవారు. కాని రెండవప్రపంచ యుద్ధంలో వీరిసంఖ్య పన్నెండురెట్లు, అంటే 2400 లకు పెరిగింది. మైకా ఎగుమతి వ్యాపారములోనికి దిగిన యీ క్రొత్తవారందరు మైకా పరిశ్రమ, వ్యాపారములకు కేవలం క్రొత్తవారు. వీరిలో చాలామందికి మైకా అనుభవ, విజ్ఞానములుకూడ లేకవచ్చు.

## మైకా అభివృద్ధికి నవసూత్రప్రణాళిక

ముఖ్యంగా ఎగుమతివ్యాపారంలో అనుభవము, శ్రద్ధలేని చిల్లరవ్యాపారులు, మైకా స్ప్లిటింగ్స్ వుత్పత్తిదారులు, మైకాగనులవారి సంఖ్య పెరిగిందేగాని మైకా వుత్పత్తిమాత్రం 50% కూడ పెరుగలేదు. దీనివల్ల నీతి నియమ రహితమైన వ్యాపార పోటీ లయలుదేరింది. కర్మకపాపంగా పనులలో కల్తీ, మైకాజాణ్యతలో తగ్గుదల, పనులుకేకుండాచే బాధ్యతా రహితమైన వ్యాపారఒప్పందాలు, వాటిని నెరవేర్చలేక పోవటం, ధరాపహారణం, అపనమ్మకపద్ధతులు హెచ్చయినాయి. మైకాలో అనేక రకాలు, రంగులు, గ్రేడులు వగైరా వుండడంవల్ల యీ అవకతవక బాధ్యతలనుండి తాను తప్పుకోవటానికి కొంతవరకు వసులు దారులకు అవకాశా లందగల్గుతున్నాయి. ఇతర ఎగుమతి వ్యాపారాల విషయంలో, వస్తువుల పరిమాణ్యం వగైరాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఒకవిధమైన కంట్రోలు వుంటుం దేది. కాని మైకావిషయంలోమాత్రం ప్రభుత్వానికి ఎలాటి కంట్రోలులేని కారణాన వ్యాపారప్రమాణాలు దినదినానికి దిగజారినాయి.

ఎక్కువమంది ఎగుమతి వ్యాపారులుండడం వల్ల వాళ్లలోవాళ్లు పోటాపోటీలుపడి, ధర తగ్గించి విక్రయిస్తూ, విదేశీ వ్యాపారం మూలముగా దేశానికిరావలసినంత వ్యాపారలాభములు రాకుండాచేస్తున్నారు. నిపుణతగల కార్మికులకు తర్ఫీయదు ఇవ్వకపోవటం, నిపుణ కార్మికులచే పరిశ్రమలో నియోగించుకోక పోవడము మూలాన అత్యంత విలువగల మైకాను చెరిచి వేస్తూ, మన మైకాకు విదేశాలలో చెడ్డపేరును తెచ్చిపెడుతున్నారు. అనేక కంపెనీలు పుట్టుక రావటంవల్ల, నిపుణతగల కార్మికులుమాత్రం కొద్దిమందే వుండటంవల్ల కార్మిక నిపుణులకు సంవత్సరంపొడవునా ఏకంపెనీకూడా తగినంత పనిచూపి, వారిద్వారా పరిశ్రమకు రాదగిన ప్రయోజనమును పొందలేకపోతున్నారు. మీదు మిక్కిలి కల్తీపద్ధతులలకుగి పేరు చెరిచివేస్తున్నారు. అదిగాక నేటి పరిస్థితిలో మైకా మైనింగ్, మాన్యుఫాక్చరింగు, ప్లాకింగ్ ఎగు

మతి వ్యాపారాలు వాళ్లింటిమధ్య లాభసంకర అసమంగా పంపకం అవుతూండటంవల్ల వీరిలో ఒకవర్గంవారు ప్రభుత్వానికి పన్నులు ఎగగొట్టే మార్గాలు ఆలోచిస్తుంటే, వేరొకరు వారి యీ ప్రయత్నాలకు దోహదమివ్వరాగారు. ఈ దురదృష్టపరిస్థితివల్ల ఉత్పత్తికూడ కొంతగా దెబ్బతిన్నదనటం కేవలం అసత్యంగాదు!

ఈ పరిస్థితిఫలితం యేమంటే—

(1) అవినీతికరమైన, నష్టదాయకమగు వ్యాపార పోటీవల్లను, కంట్రాక్టులు (ఆర్డర్లు) తీసుకొని అర్ధరహితకు నష్టముచేసే విమయములో చేస్తున్న పొరపాటు, కల్తీలవల్లను, యిండియన్ మైకావ్యాపారం పేరుప్రతిష్టలతోపాటు చేర మాకే శక్తినికూడ కోల్పోయింది. ఈ విధముగా వ్యాపార అవినీతికృత్యాలవల్ల కొన్ని మిలియన్ డాలర్ల చేరవలసిన ఇండియాపోగొట్టు కున్నదని అంచనా వేయవచ్చు.

(2) ప్రత్యామ్నాయ పదార్థములు విరివిగా వస్తుండటంచేత మైకాస్ప్లిటింగులకు డిమాండు తగ్గి, మైకాధరకూడ పడిపోవడం జరిగింది. వీటిమూలమున యీయుద్ధానంతర కాలములో మైకా విలువ కూడ తగ్గనారంభించింది.

(3) గత దశాబ్దంగా మైకామైనింగు విషయంలో జరిగిన అభివృద్ధిఅంతా దెబ్బతిని పోగలదు.

ఈసందర్భంలో ఒక్కవిషయం గమనార్హం

● కొరవ 6 వ పేజీలో


## చెన్నరాష్ట్ర రైతుమహాసభ

2—11—52 ఆదివారం విహాంజూరులో

అధ్యక్షులు: శ్రీ ఓమందూరు పి. రామస్వామిరెడ్డియార్ M. L. C.
(మద్రాసురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి)

ప్రారంభకులు: ఆచార్య రంగాగారు

రైతుల పన్నుభారమునుపెంచే కొత్తపన్నులు సర్‌ఛార్జి, బెటర్మెంటుపన్నులు, మోటారురవాణా చార్జీలపెంపు వగైరాల విషయంలోను, జనాందారీ రద్దువిషయం లోను, ఇట్లే రాష్ట్ర రైతాంగాన్ని ఎదుర్కొంటూన్న అనేక యితరసమస్యలపట్లను రైతాంగం తమ నిశ్చితాభిప్రాయాలను నిశితంగా వెల్లడించుటకు ఏర్పైన వేదిక! అన్నిజిల్లాలనుండి ప్రతినిధులు విచ్చేసి, సభావిజయానికి తోడ్పడ ప్రార్థన.

—ఆహ్వానసంఘం – మింజూరు.








# బొట్లగూడూరు దేవుని భూములు కమ్యూనిస్టులచే ఆక్రమణ!

## రిపోర్టుఇవ్వబడ్డా పోలీస్‌గాని, ఎండోమెంటు బోర్డు గాని తగినచర్య జరపలేదా?

కవిగిరికొండా బొట్లగూడూరు గ్రామం, రామలింగేశ్వరస్వామికి చెందిన దాదాపు 1,50,000 రూపాయల కిమ్మతుచేయగల 80 ఎకరాలను కమ్యూనిస్టులు ఆక్రమించుకున్నారు. దీనితో దైవారాధనలోకూడా ప్రజలస్వేచ్ఛను అరికడుతున్నారని తెలియవస్తున్నది.

ఈ భూములు శతాబ్దాల తరబడిగా దేవునికి సంబంధించివున్నవి. శాశ్వతాస్తి రాజాగారి నుండి వెంకటగిరి రాజాకు, వారినుండి ఎండోమెంటుబోర్డు అధ్వర్యంక్రిందకు ఈ భూములు వచ్చాయి. మాపాడుప్రాజెక్టు నిర్మింపబడక మునుపు మెట్టగావుంటూ, ప్రాజెక్టు అమలుకు వచ్చిన తర్వాత పారుదలసౌకర్యంకలిగి, మంచి విలువైన భూములుగా మారినవి. రైతులను పీడించిన్న వెంకటగిరి జమీన్దారుక్రింద ఈ భూములుండినా, వాళ్లు వాటిని తమ స్వంతానికి వుపయోగించుకోలేదు. గాని యీ కమ్యూనిస్టులుమాత్రం వాటిని ఆక్రమించుకున్నారు.

ఈ దేవాలయానికి ముగ్గురు ట్రస్టీలుండగా అందులో వెంకటసుబ్బారాయుడుగారు యిటీవల మరణించారు. వారి మరణాన్ని అవకాశంగా తీసుకొని, ఈ దేవాలయం భూములు అందగా దీసుకొని ఫిర్కాలో తమ పార్టీ బలహీనబడిన చెంత ప్రదేశంలో, తక్కిన యిద్దరు ట్రస్టీలను బెదరించి, ఒకేరోజు 35 ఎకరాలునాగట్టి దున్నించారు. ట్రస్టీలు చేయునదిలేక పోలీసుకు, ఎండోమెంటుబోర్డుకు రిపోర్టు యిచ్చి వూరకున్నారు.

ఇదిట్లుండగా తక్కినయిద్దరు సభ్యులను మీరు రాజీనామాయిస్తే యివ్వండి, లేకుంటే చేరేదువల్ల ప్రమాదం యున్నది పునరావృతమౌతుందని బెదరించారని, పోలీస్‌గాని ఎండోమెంటుబోర్డుగాని ఎలాటిచర్యా తీసుకోనందున వెంటనే గౌరవనీయ ఆయిద్దరుసభ్యులు రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది.

యీలమంజారెడ్డి ఎలక్షనుకు నిలబడుయున్నట్లు వారికాయకుడు డి. యం. కె. రాయ్ (కమ్యూనిస్టు పార్టీలో చేరకముందు పేరొందిన దుగ్గిరాల మాలకొండరాయుడుగారు లేండి!) ఒకరకంగావుంటూ అకర్త్యాక చెలరేగాడు. ఈయన నాయకత్వాన్నే ఈభూముల ఆక్రమణ జరగడం.

దేవుడికిచ్చివుండినా సంతోషించేవారం గాని ఆభూములు, ముందు దున్నుకొన్నవారికి యివ్వలేదు. భూములులేని పేదవారికివ్వలేదు. చివరకు భూములున్న తమ స్వంతవారికే యిచ్చుకున్నారు.

పల్లెటూరిమాత్రం తాము ఎండోమెంటు బోర్డుకు రాజీనామా యిచ్చామని, వారు లోపల తీసుకోలేదని చెప్తున్నారు. ఇది ఎంతవరకు నిజమో ఏమోగాని, ఇప్పటివరకు ఎలాటిచర్యా జరుగలేదు.

నాలుగుమాసాలు గడచింది. పోలీస్ రిపోర్టుయిచ్చి ప్రయోజనం పెట్టుకోలేదు. ఎండోమెంటుబోర్డు అంతవరకుండే తాకించుకోలేదు. గ్రామాల్లో ఇలాటి అక్రమాలు జరిగినప్పుడు వెంటనే తగిన తైవచర్య జరుగకుంటే, ఎవరి ఆస్తిపాస్తులకు గాని, ప్రాణాలకుగాని రక్షణ ఎక్కడవుంటుంది? గోపాలరెడ్డిగారు, జిల్లా కాంగ్రెస్ వారు కూడా ఈవిషయంలో విచారించి, తగినవిధంగా పాటుపడవలెను.

—ఓ. వి.

## కప్పరాలతిప్ప పోలీస్

బాగాలిప్పటులబడి పెట్టకాలూరాలకు తీసుకపోతున్న గడ్డిలారీలను పట్టుకొని, బెదరించి, డబ్బుగుంజుతున్నారు కొందరు పోలీస్ కానిస్టేబుల్స్! ఇకనైనా యీ పని కట్టిపెట్టకుంటే మీనెంబర్లు, పేర్లు బయటపెట్టవలసి వస్తుంది సుమా!

—పలుకూరువాసి.

## బుచ్చి – తురిమెర్లరోడ్డు

రోడ్డు 1947లో శాంక్షనైంది. 48 లో కొంత మట్టిపని జరిగి నిల్చిపోయింది. అప్పటి నుండి యిప్పటివరకు దానిప్రసక్తే ఎత్తుతున్న నాధుడులేడు. కంట్రాక్టరును, డిపార్టుమెంటును ఎన్నిసార్లు కలుసుకున్నా సంజాయిషీ చెప్పేవారుగూడాలేరు. శాంక్షనైన తొమ్మిదిమైళ్ల రోడ్డుకు తొమ్మిదిసంవత్సరాలు పడితే అదిగో దిక్కులేని అధికార్లతో కోవూరుశాఖాభివృద్ధి ప్రణాళికలు ఎట్లావుండి సాధించేది? ఇకనైనా ఈపని పూర్తి చేయించి సౌకర్యం కలుగజేయండి.

—జల్లిపురెడ్డి రమణారెడ్డి

## రేబాల గ్రంథాలయం

ఆజాద్‌హింద్ గ్రంథాలయ ఆరవ వార్షికోత్సవ సందర్భంలో, యథాప్రకారం వార్షిక సంచిక ప్రచురింపబడునని, సారస్వతప్రియులు తెల్లని తమతమ రచనలను రాజకీయేతరాలు కాకుండా 15–11–52 లోగా పంపవలసిందిగా కార్యదర్శి కె. యల్. కె. శర్మగారు కోరుచున్నారు.

## శతముక్కల మదమనూరురోడ్డు

ఫిర్కా డెవలప్‌మెంటు క్రిందను చేయ తర్వాత, మాకోడూరు కొంత మెరుగుపడుతుందని అనుకున్నాము. వారు కాల్వం రోడ్డు వేరాదు గాని కాలువలు, గుంటలు బ్రిడ్జిలు కట్టకపోవడం టప్పటికీ ఈసంవత్సరం చేయలేదు. మరు

సంవత్సరానికి రూపాయమూర్తియలు లేకుండా పోతున్నవి. పైకేమైనా అప్పగిస్తే కట్టుదిట్టంగా చేస్తారు! జిల్లాబోర్డు తీరు, పైకే మూడు అప్పుతెచ్చారు. పల్లెపాటి అధ్యక్షులవారు ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించవలెను.

—గ్రామవాసి.




డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును బలమును
ఆరోగ్యము నిచ్చును.

నారసింహ లేహ్యం
ఇది రక్తవృద్ధిని, బలమును, కండపుష్టిని, నరముల పటుత్వమును, వీర్యవృద్ధిని కలిగించి, మూత్రము వెంట శుక్లము పడుటను, సంభోగశక్తి లోపమును ఖండించును.
—20 తు॥ డబ్బి రు 3–8–0 లు.
పి. శి. వి. & కంపెని,
పెరిచేడు – నెల్లూరుజిల్లా.
బ్రాంచి: ట్రంకు రోడ్డు – నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆవ్యాధినుండి మిమ్ముల విముక్తి చేస్తుంది
దిగులుపడ నవసరంలేదు.
—వారం మందు రు 7 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా శేశవులు కుమారులు)
నెల్లూరు.

కుష్ఠు - బొల్లి
సుఖరోగాది చికిత్సానిపుణులు
రెడ్డి & కో., [రిజిష్టర్డు]
H.O. గోపాలపురం-(తూర్పుగోదావరిజిల్లా)
బ్రాంచి:- కాపువీధి–నెల్లూరు



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & ప్లీహను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నె 85254 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి – కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరుకును

